ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. HVJ37

★★★★ Telephones : 14212, 74343

పోలియో వ్యాధి చికిత్స
పోలియో (చిన్నపిల్లల జబ్బు) వ్యాధి పలన మీ విడ్డ భవిష్యత్తు కుంటుపడిపోయిందని నివారించుచున్నారా? అత్యుత్తమ చికిత్స కొరకు క్రింది ప్రోగ్రాంలో కలిసి సంప్రదించండి—
జూన్ 14 & 28 బృందావన్ లాడ్జి, బీసెంటు రోడ్డు, గాంధీనగర్ విజయవాడ.
జూన్ 20 M.S.R. లాడ్జి. OPP. బస్సుస్టాండు, చిత్తూరు.
Dr. బత్తినేని రంగనాథరావు, D.H.M. (సిడివా)
H.O శింగరాయకొండ, (ప్రకాశం జిల్లా).

ఆంధ్రజ్యోతి

సంపుటి 17 సంచిక 336 | విజయవాడ, జూన్ 11, 1977 శనివారం | 6 పేజీలు 30 పైసలు

ఛత్రపతి శివాజి త్రిశత జయంతి కళాశాల
జంగారెడ్డిగూడెం (ప.గో. జిల్లా)
21.6.77న ప్రారంభింపబడును. ఈ క్రింది కోర్సులలో తెలుగు మీడియంలో చేరగోరువారు వెంటనే దరఖాస్తులు పంపవలయును.
B.A. — Economics, Politics, History.
B. Com
Intermediate : M.P, Bi.P. C.E.C, H.E.C.
ప్రిన్సిపాల్.

ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ మొదలైన ఆరురాష్ట్రాలలో పోలింగ్

లండన్‌లో కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో ఎడమనుంచి బంగ్లాదేశ్ అధ్యక్షుడు జియావుర్ రహమాన్, ఆస్ట్రేలియా ప్రధాని మాల్కం ఫ్రేజర్, కామన్‌వెల్త్ ప్రధాన కార్యదర్శి ఎస్. రాంఫాల్‌లతో ప్రధాని మొరార్జీ దేశాయ్.

లోకంతీరు

"ఎమర్జెన్సీ రోజుల్లో నేను కూడా ఇందిరా గాంధిని వ్యతిరేకించి అరెస్టు కావాలనుకున్నానుగాని, ఆరోగ్యం బాగాలేక మానేశాను."

పశ్చిమబెంగాల్‌లో పలుచోట్ల నిషేధపు ఉత్తర్వులు

కలకత్తా, జూన్ 10— రాష్ట్రపు ఎన్నికల దృష్ట్యా పశ్చిమ బెంగాల్‌లో శాంతి భద్రతలు పరిరక్షించే నిమిత్తం వందలాది 144 సెక్షన్ క్రింద ఉత్తర్వులు జారీ చేసినట్టు పోలీసు అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ ఉత్తర్వులు ప్రచారం అయినాయి. తూటాలు పేలుతుంటే శాంతిభద్రతల పరిరక్షణ.

బారక్‌పూర్, నదియా, 24 పరగణాల జిల్లాలలో ఇప్పటికే, బదురియా, హవ్రాబాద్, హూగ్లీ, పోలీస్ సేవన్ ప్రాంతాలలోను, హూగ్లీ జిల్లా అంతటను ఈ నిషేధపు ఉత్తర్వులు అమలులో వుంటుంది.

చనిపోయిన ఎన్నికల సిబ్బంది కుటుంబాలకు నగదు పరిహారం

లక్నో, జూన్ 10—బందా, హైదరాబాద్‌లలో చనిపోయిన ఎన్నికల సిబ్బంది కుటుంబాలకు యు. పి. ప్రభుత్వం చెరో పాతిక వేల రూపాయల చొప్పున పరిహారంగా ఇచ్చింది.

రోడ్ ప్రమాదంలో సహకార శాఖ ఎడి.ఓ. ఒక హోంగార్డు చనిపోయారు. హైదరాబాద్‌లో పోలింగ్ బృందాన్ని తీసుకువెళుతున్న వాహనం క్లీనర్, మరొక హోంగార్డులకు గాయాలు తగిలాయి. వారిద్దరికి రెండేసి వేల రూపాయల చొప్పున ఇచ్చారు. బందా ప్రమాదంలో క్లీనరికి పాతిక రూపాయలు ఇచ్చారు.

గాయపడిన వారికి అప్పటికి విడుత్తం ప్రభుత్వం హైదరాబాద్, బందా జిల్లాల మెజిస్ట్రేటుల వద్ద ఇరువురు వేల రూపాయల చొప్పున వుంచింది.

పశ్చిమ బెంగాల్‌కు 14 సాయుధ పోలీసు బెటాలియన్లు

పశ్చిమ బెంగాల్, జూన్ 10— పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల డ్యూటీపై ఇతర రాష్ట్రాల నుంచి 14 సాయుధ పోలీసు బెటాలియన్లను రావించినట్టు రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం ప్రతినిధి ఒకరు చెప్పారు.

రాష్ట్ర మంతటాగల 20, 335 పోలింగ్ కేంద్రాలలో వారు రాష్ట్ర పోలీసులతోపాటు కాపలాకాస్తారని కూడా ఆయన తెలిపారు.

10, 12 పోలింగ్ కేంద్రాలతో వుండే ప్రతి పోలింగ్ పెట్టెలకు ఐదుగురు పోలీసులతో సంచార దళాన్ని ఏర్పాటు చేసినట్టు ఆయన వెల్లడించారు. పోలింగ్ సందర్భంగా ఎట్టి అల్లరులు జరుగకుండా ప్రశాంతంగా చూడ్డానికి ప్రత్యేక పోలీసు ఏర్పాట్లు చేశారు.

న్యూఢిల్లీ, జూన్ 10— అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆరు రాష్ట్రాలలో తొలి పుటం పోలింగ్. నేటి ఆదివారం ఒక మాదిరిగా ప్రారంభమై ఉత్సాహం బాగా వుంటున్నది.

ఒక్క మధ్యప్రదేశ్ మినహా తక్కిన అన్ని రాష్ట్రాలలో ఎండలు మండిపోతున్నాయి.

మధ్యప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో నిన్న రాత్రి వానజల్లులు పడి ఆకాశం మేఘావృతమైవుంది.

పంజాబ్, హరియానా, తమిళనాడు రాష్ట్రాలలో ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతంలో ఆదివారంనాడు పోలింగ్ ప్రారంభమౌతుంది.

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆరు రాష్ట్రాలలో నేడు పోలింగ్ జరిగింది.

దీనితో మొత్తం నది రాష్ట్రాలలోను, రెండు కేంద్రపాలిత ప్రాంతాలలోను జరగవలసిన అసెంబ్లీ ఎన్నికలు మొదలైనాయి. పోలింగ్ అయిదు రోజులపాటు జరుగుతుంది. ఇందులో మొదటి ఘట్టం ఓటింగ్ నేడు జరిగింది.

హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, ఒరిస్సా రాష్ట్రాలలో నేడు పోలింగ్ జరిగింది.

రేపు పశ్చిమ బెంగాల్‌లో పోలింగ్ వుంటుంది. ఈ రాష్ట్రంలో రెండు ఘట్టాలుగా పోలింగ్ జరుగుతుంది.

నేడు మొత్తం 806 అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగ్ జరిగింది. హిమాచల్‌ప్రదేశ్‌లోని మొత్తం 68 నియోజకవర్గాలలోను ఒరిస్సాలోని మొత్తం 147 నియోజకవర్గాలలోను పోలింగ్ జరిగింది.

ఈ పోలింగ్‌తో ఎన్నికలు జరగవలసిన మొత్తం అసెంబ్లీ స్థానాలలోమూడింట ఒక వంతు పైగా భర్తీ అవుతాయి.

ఉత్తరప్రదేశ్

లక్నో, జూన్ 10— ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 173 నియోజకవర్గాలలో నేటి ఉదయం పోలింగ్ ప్రారంభమైంది. మొత్తం అసెంబ్లీ స్థానాలు 425. ఈ ఎన్నికల ద్వారా ఏడవ పరిషత్తు ఏర్పాటు అవుతుంది. ఇది దేశంలో పెద్దది.

నేడు పోలింగ్ జరిగిన నియోజకవర్గాలలో మొత్తం 1,140 మంది అభ్యర్థులు వున్నారు. హైదరాబాద్ జిల్లాలోని జలాలాబాద్ స్థానానికి, హమీర్‌పూర్ జిల్లాలోని కర్వారి నియోజకవర్గానికి జనతా పార్టీ అభ్యర్థులు లేరు. అయితే, కర్వారీలో మార్క్సిస్టు అభ్యర్థిని జనతా పార్టీ బలపరిచింది.

నుగిలిన నియోజకవర్గాలలో జూన్ పన్నెండు, పన్నెండుగు తేదీలలో వోటింగ్ జరుగుతుంది.

మూడురోజులు నడచి పోలింగ్‌కు వచ్చిన ఓటర్లు

పర్వత ప్రాంతమైన ఉత్తర కాశీ జిల్లాలోని కొందరు ఓటర్లు నేడు పోలింగ్‌లో పాల్గొన్నారు. వారు దాదాపు మూడు రోజులపాటు కాలినడకన ప్రయాణం చేసి తమ పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. వారిలో గంగోత్రి దైవపీఠానికి చెందిన సన్యాసులు కూడా వున్నారు.

డిడిహాట్ నియోజకవర్గంలోని మంచు కురిసే ప్రాంతంలో ఏర్పాటైన పదమూడు కేంద్రాలలో కూడా పోలింగ్ చురుకుగా జరిగింది. ఈ కేంద్రాలను నిర్వహించవలసిన పోలింగ్ సిబ్బంది మే 30 వ తేదీన రాష్ట్ర ప్రధాన కార్యాలయం నుంచి బయలుదేరి వెళ్ళారు. కుటి అనే ఒక పోలింగ్ స్టేషన్ ఈ నియోజకవర్గంలో వుంది. ఇది 3,990 మీటర్ల ఎత్తున వుంది.

లక్నో జిల్లాకు చెందిన నాల్గు గ్రామీణ నియోజకవర్గాలలో పోలింగ్ మందకొడిగా ప్రారంభమైంది. నాల్గున్నర లక్షలమంది పైగా ఓటర్లు వున్నారు.

మహోబా నియోజకవర్గంలోని ఛిర్‌హాట్ పోలింగ్ కేంద్రంలో మొదటి అరగంట సేపులో ఒక డజను ఓట్లు కూడా పోల్ కాలేదు.

వారణాసి జిల్లాకు చెందిన అయిదు గ్రామీణ నియోజకవర్గాలలో మాత్రం పోలింగ్ చురుకుగా ప్రారంభమైంది. పోలింగ్ ఉదయం 7.30 గంటలకు ప్రారంభం కావలసివుండే అంతకంటే ఒక అరగంట ముందునుంచి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులుతీరి నిల్చుని వున్నారు.

అల్మోరా పట్టణంలో పోలింగ్ మందకొడిగా ప్రారంభమైనప్పటికీ అది క్రమంగా వుంజుకుంది. జనతా పార్టీ అభ్యర్థి శ్రీ షోబన్ సింగ్‌జీనా కాంగ్రెసు ప్రతిష్ఠిమిసి రామావంత్‌తో పోటీ చేస్తున్నారు.

ఒరిస్సా

భువనేశ్వర్, జూన్ 10— ఒరిస్సా అసెంబ్లీలకు మొత్తం 147 స్థానాలకు నేడు పోలింగ్ జరిగింది. పోలింగ్ ఒక మాదిరిగా ప్రారంభమై మధ్యాహ్నానికి బాగా వుంజుకొంది.

ఉదయం 7.30 గంటలకు పోలింగ్ మందకొడిగా మొదలైంది ఎండ ఎక్కిన కొద్దీ ఓటింగ్ సరళి బాగా హెచ్చింది.

రాష్ట్రం మొత్తంమీద పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్టు అధికార సమాచారం తెల్పుతున్నది.

దెంకనాల్ నియోజకవర్గం ప్రతిష్ఠాకరమైన స్థానంగా మారింది. జనతాపార్టీ అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి శ్రీమతి నందినీసత్పతి. ఇండిపెండెంట్ అభ్యర్థిగా సర్వోదయ నాయకురాలు శ్రీమతి మాలతీ చౌధరి తీవ్రమైన ముక్కోణపు పోటీని ఎదుర్కొంటున్నారు. ఇరువైపులనుంచి ఇరవై అయిదు శాతం మంది ఓటర్లు మధ్యాహ్నం కల్లా ఓటు చేశారు.

గంజాం జిల్లాలోని బర్హంపూరు నియోజకవర్గంలో పోలింగ్ చురుకుగా జరిగింది. మాజీ ముఖ్యమంత్రి శ్రీ బినాయక్ ఆచార్య (కాంగ్రెసు), మూడవ పర్యాయంగా తన స్థానాన్ని గెల్చుకొనడానికి ప్రయత్నిస్తున్నారు.

బాలాసోర్ జిల్లాలోని బసుదేవ్‌పూరు నియోజకవర్గంలో కూడా పోలింగ్ చురుకుగా జరిగింది. ఈ స్థానానికి జనతాపార్టీ ఎం. పి. శ్రీ నీలమణి రౌత్రాయ్ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జగబంధుదాస్‌తో తీవ్రమైన పోటీ జరుపుతున్నారు.

మధ్యప్రదేశ్

భోపాల్, జూన్ 10— మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో తొలి పుటం పోలింగ్ నేటి ఉదయం పరిమిత స్థాయిలో జరిగింది.

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో తొలకరి జల్లులు పడి మబ్బులు క్రమ్ముకొని వున్నప్పటికీ మొదటి రెండు గంటలలో పోలింగ్ మందకొడిగా జరిగి, తరువాత క్రమంగా హెచ్చినట్టు వార్తలు వచ్చాయి.

మొత్తం 194 నియోజకవర్గాలలో గల 139 లక్షల మంది ఓటర్లలో 25 నుంచి 30 శాతం మంది మధ్యాహ్నానికి ఓటింగ్‌లో పాల్గొన్నారు.

బీహార్

పాట్నా, జూన్ 10—బీహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నేడు 119 నియోజకవర్గాలలో పెక్కుచోట్ల తొలిపుటం పోలింగ్ ఉదయంపూట మందకొడిగా జరిగింది.

ధుంధూర్పూరు నియోజకవర్గం నుంచి మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ జగన్నాథ్ మిశ్రా తిరిగి పోటీచేస్తున్నారు. పెక్కు బూత్‌లలో ఓటింగ్ మందకొడిగా ప్రారంభమైంది. కాని, ప్రదేశ్ యూత్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కుముద్‌రంజన్ ఝా, రద్దయిన అసెంబ్లీ స్పీకర్ శ్రీ హరినాథ మిశ్రా పోటీచేస్తున్న పొడుగు నియోజకవర్గాలైన పాండారి, ఛీహరా ప్రాంతాలలో మధ్యాహ్నానికే యాభై మంచి అరవైశాతం మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు. మనేర్ నియోజకవర్గంలో మునుపటి శాతం వరకు ఓట్లు పోలైనాయి.

రాజస్థాన్

జైపూర్, జూన్ 10—దక్షిణ రాజస్థాన్‌లోని ఐదిస్వారా నియోజకవర్గంలో జరిగిన పోలింగ్ జరిగింది. మాజీ ముఖ్యమంత్రి శ్రీ హరిదేవ్ జోషీ ఈ నియోజకవర్గం నుంచి తిరిగి పోటీ చేస్తున్నారు. ఈయన ఏకైక ప్రత్యర్థి శ్రీ కేశవచంద్ర. ఈయన జనతాపార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

దాని పొడుగున వున్న దుంగార్పూరు (రిజర్వుడు) నియోజక వర్గంలో కూడా పోలింగ్ చురుకుగా జరిగింది. మధ్యాహ్నానికి సరళైశాతం ఓట్లు పోలైనాయని అంచనా వేస్తున్నారు.

పెక్కు ఇతర నియోజక వర్గాలలో కూడా మొత్తం మీద పోలింగ్ చురుకుగా జరిగింది.

ఉష్ణోగ్రత

విజయవాడ, జూన్ 10— విజయవాడలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 112 డిగ్రీలు.

'విరసం'వారికి శ్రీశ్రీ సంజాయిషీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 10— అత్యయిక స్థితిలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రతిపత్తిని సమర్థించినందుకు మహాకవి శ్రీశ్రీ నేడు వచ్చాత్తాపం ప్రకటించారు. నెల్లిక్కడ మరిగిపోతున్న విప్లవ రచయితల సదస్సు సమావేశంలో ఆయన తన పొరపాటుకు ఒప్పుకుని సంజాయిషీ ఇచ్చుకున్నారు.

ఆయన సంజాయిషీ విరసం ఆమోదించి, సాధారణ సభ్యుడుగా చేర్చుకుంది అంతకు ముందు, విరసం అధ్యక్ష పదవికి శ్రీశ్రీ సమర్పించిన రాజీనామాను సమావేశం ఆమోదించింది.

శ్రీశ్రీ నెల రోజుల క్రితమే విరసం అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. విరసం సమావేశం జరుగుతున్న విఠల్ చెంబర్ హాలు బయట వేచివున్న శ్రీశ్రీని కొందరు ఎలక్షన్ తీసుకువెళ్లారని, అత్యవసర పరిస్థితి కాలంలో, విరసం సభ్యులు చూపిన ధైర్య సాహసాలను మనసారా అభినందిస్తూ, ఆదేసమయంలో నా రాజకీయావగాహనలో లోపం వల్ల నేను చేసిన పొరపాట్లకు విచారిస్తున్నాను.

నేను ఆరోజుల్లో ఇందిరా పాలనను దామాషా నియంతృత్వంగా భ్రమించాను. ఇదో గొప్ప పొరపాటని ఇప్పుడు ఎమినహాయించుటలు లేకుండా ఒప్పుకుంటున్నాను.

ఆర్థిక కారణాలవల్ల 20 పాయింట్ల మీద అకాశవాణికి, సినిమా పాటలు రాసినట్లే రాశాను. 20 పాయింట్లవల్ల పీడితవర్గానికి మేలు జరుగుతుందని కూడా భ్రమించాను. నాలో కొంత విమర్శకుడి మనస్తత్వం శ్రీశ్రీ తన సంజాయిషీలో తెలుపుతూ పత్రాన్ని ప్రాసి యిచ్చారని తెలిసింది.

తెలుగులోను, ఆంగ్లంలోను కూడా అయన సంజాయిషీ పత్రాలను సిద్ధం చేశారు. ఆయన సంతకాలతో వున్న ఈ పత్రాలను విరసం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. రమణారెడ్డి విలేకరులకు అందచేశారు.

శ్రీశ్రీ ఈ సందర్భంలో ఈ క్రింది ప్రకటన చేశారు:

"అత్యవసర పరిస్థితి కాలంలో, విరసం సభ్యులు చూపిన ధైర్య సాహసాలను మనసారా అభినందిస్తూ, ఆదేసమయంలో నా రాజకీయావగాహనలో లోపం వల్ల నేను చేసిన పొరపాట్లకు విచారిస్తున్నాను.

నేను ఆరోజుల్లో ఇందిరా పాలనను దామాషా నియంతృత్వంగా భ్రమించాను. ఇదో గొప్ప పొరపాటని ఇప్పుడు ఎమినహాయింపులు లేకుండా ఒప్పుకుంటున్నాను.

నేను చేసినవేవి చిన్న పొరపాట్లు కావని తెలుసుకోవడానికి నన్ను విరసం అధ్యక్ష పదవి నుంచి తొలగించవలసిందిగా కోరడానికి ప్రేరేపిస్తుంది. అయితే సామాన్య సభ్యుడిగా యికముందు విరసం అభ్యుదయానికి పరిగా అనగాహన చేసుకుంటూ మన ఉద్యమాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో నన్ను ఒక భాగస్వామిగా సాగిపోవిస్తుందని ఈ సర్వసభ్య సమావేశాన్ని కోరుతున్నాను."

మెట్రిక్ ఫలితాలు 4వ పేజీలో

ఆఫ్రికా దక్షిణ ప్రాంత సమస్యలకు శాంతియుత పరిష్కారం: కామన్వెల్త్‌లో ఇండియా ప్రచారం

లండన్, జూన్ 10— ఆఫ్రికా ఖండంలోని దక్షిణ ప్రాంతంలో సమస్యలకు శాంతియుత పరిష్కారాన్ని కనుగొనడానికై కామన్వెల్త్ చొరవ తీసుకోవాలని కామన్వెల్త్ సమావేశంలో పాల్గొంటున్న వివిధ దేశాల ప్రతినిధులకు ఇండియా నచ్చచెబుతున్నది.

వివిధ దేశ నాయకులతో జరుపుతున్న ఇష్టాగోష్ఠి సమావేశాలలో ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ విదేశాంగ మంత్రి శ్రీ వాజ్‌పాయిపై విషయాన్ని నొక్కి చెబుతున్నారు. ఆఫ్రికా దక్షిణ ప్రాంతం వంటి ప్రపంచ సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనటంలో కామన్వెల్త్ ప్రభావంగావ్యవహరించాలని భారత నాయకులు గట్టిగా చెబుతున్నారు.

మారిషస్ ప్రధాని శ్రీ రాంగులామ్, టాంజానియా ఉపాధ్యక్షులిలోనూ శ్రీ దేశాయ్, శ్రీ వాజ్‌పాయి జరిపిన సమావేశంలో ఆఫ్రికా దక్షిణ ప్రాంతం సమస్యలు పరిశీలనకు వచ్చాయి.

పనా నాయకులు కామన్వెల్త్ సమావేశానికి రాలేకపోయినందున లండన్‌లో బ్రిటిష్ రాయబారి పనా ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు.

టాంజానియా సందర్శించాలని ఆ దేశ నాయకులు అందచేసిన ఆహ్వానాన్ని శ్రీ వాజ్‌పాయి అమోదించారు. శ్రీ వాజ్‌పాయి ఇహాలా ఆగస్టులో టాంజానియా సందర్శించవచ్చు.

శ్రీ మొరార్జీ ప్రసంగం

కామన్వెల్త్ సమావేశంలో శ్రీ మొరార్జీ దేశాయ్ విన్న ప్రసంగిస్తూ ఇండియాలో లోగడ కొన్ని ప్రాథమిక హక్కులు ప్రజలకు లేకుండా పోయాయని. అయితే, భారతీయులు శాంతి యుతంగా వీటిని తిరిగి సాధించుకొన్నారని పేర్కొన్నారు. మానవ హక్కులు ముఖ్యమైన దేశాలలో ప్రజలు ఎంతంత అయి వీటిని సాధించుకొనటానికి కృషి చేయాలని శ్రీ దేశాయ్ అన్నారు.

ప్రపంచంలో రెండు కూటములను గురించి ప్రధాని శ్రీ దేశాయ్ తమ ప్రసంగంలో ప్రస్తావించి రెండు కూటముల మధ్యగల విభేదాలను పరిష్కరించడానికి కామన్వెల్త్ చేయాలని అన్నారు.

ప్రపంచం ఎదుర్కొంటున్న వృద్ధమైన నిర్దిష్టమైన సమస్యలను పరిష్కరించడానికి కామన్వెల్త్ సమావేశం కృషి చేయాలని అయన సూచించారు.

పారిస్‌వరకు తన విమానంలో రానివ్వడానికి అమీన్‌కు ప్రెసిడెంట్ మొబుటూ తిరస్కృతి

లండన్ జూన్ 10—జైరే అధ్యక్షుడు మొబుటూ తన విమానంలో ఉగాండా అధ్యక్షుడు అమీన్‌ను తీసుకువెళ్ళడానికి నిరాకరించినందునే అమీన్ కామన్‌వెల్త్ సమావేశానికి రాలేక పోయారని డైలీ మిర్రర్ పత్రిక పేర్కొన్నది.

ఫ్రెంచి అధ్యక్షుడితో చర్చలు జరపడానికి మొబుటూ పారిస్‌కు విమానంలో వెడుతున్నారని తెలిసి పీల్చి మార్షలి అమీన్ జైరే రాజధాని కిన్షాసాకు వెళ్ళేట్టు జైరె అధికార ప్రతినిధి పేర్కొన్నారని ఈ పత్రిక వ్రాసింది.

అయితే ఉగాండావలె, జైరే కామన్వెల్త్‌లో సభ్యదేశం కాదు కాబట్టి మొబుటూ కామన్వెల్త్ సమావేశాలలో పాల్గొనడానికి లండన్‌కు వెళ్ళడం లేదు.

పారిస్ వరకు తనను విమానంలో రానివ్వవలసిందిగా ఉగాండా అధ్యక్షుడు అమీన్ జైరే అధ్యక్షుడు మొబుటూను ప్రతిమాలారట, పారిస్‌నుంచి కొద్దులో ఇంగ్లీషు బానలి రేవుదాకా వెళ్ళి, అక్కడి ఒక బోటును అద్దెకు తీసుకుని ఇంగ్లండు చేరుకోవాలని అమీన్ అనుకొన్నారని డైలీ మిర్రర్ వ్రాసింది.

అమీన్ కొర్కెను గురించి ఫ్రెంచి ప్రభుత్వంలో మొబుటూ చర్చించిన తరువాత, తన విమానంలో అయనను ఎక్కనివ్వలేదని డైలీ మిర్రర్ పత్రిక పేర్కొన్నది.

స్వదేశానికి మరలిపోయిన అమీన్

నైరోబీ, జూన్ 10— ఉగాండా అధ్యక్షుడు ఇదీ అమీన్ టాంజానియా టాంజానియా ఉగాండా సరిహద్దులో ఒక సమావేశంలో పాల్గొని తిరిగి వచ్చినట్టు కంపాలా రేడియో పేర్కొన్నది.

టాంజానియా, టాంజానియాకు చెందిన అగ్రనేతల నాయకులతో సమావేశం జరిపి శ్రీ అమీన్ స్వదేశానికి తిరిగి వచ్చినట్టు కంపాలా రేడియో పేర్కొన్నది.

ప్రజలతో సన్నిహిత సంబంధాలకై అన్ని స్థాయిలలో కాంగ్రెసు పునర్వ్యవస్థీకరణ: శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 10— ప్రజల దృష్టిలో భాగం పంచుకొంటూ, వారితో సజీవ సంబంధాలుగల పార్టీగా కాంగ్రెసు సంస్థను అన్ని స్థాయిలలోనూ పునర్నిర్మాణం చేయాలన్న అవసరిగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి పునర్ఉద్ఘాటించినట్టు తెలిసింది.

ఈ లక్ష్యసాధనకు, ప్రభుత్వ చర్యగా, అన్ని స్థాయిలలోను పార్టీలో ప్రజాస్వామ్యం నెలకొల్పాలని ఆయన భావించారు.

"అది సాధ్యమైనంత తొందరలో చేస్తాను"ని ఆయన చెప్పారు.

మద్రాసు నుంచి విమానంలో నేటి ఉదయం ఇక్కడకు రాగానే విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెసు పార్టీకి సంబంధించినంతవరకు, గతంలో ప్రజల దృష్టి సుమారుగా భాగం పంచుకోవడం ప్రధానమైందని, ఆ వాస్తవాన్ని ఇటీవల జరిగిన ఎ. ఐ. సి. సి. సభల సమయంలో గుర్తించడం జరిగిందని శ్రీ బ్రహ్మానంద రెడ్డి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లోని కాంగ్రెసు పార్టీని గురించి అడిగిన ప్రశ్నకు, ప్రత్యక్షంగా సమాధానం చెప్పకుండా, "మీకు ఇక్కడ వుంటున్నారు. మీకే దాని తెలుసు" అని కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు.

తమిళనాడులో వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెసు పార్టికి గల విజయావకాశాలను గురించి అడిగిన ప్రశ్నకు, ప్రజాభిప్రాయం చాలా ప్రోత్సాహకరంగా వుందని శ్రీ రెడ్డి చెప్పారు. "తమిళనాడులో జనతా పార్టీ ప్రజల అభిమానాన్ని చూరగొన్నదని నేను భావించడం లేదు. కాంగ్రెసును తిరిగి అధికారంలోకి తీసుకురావాలన్న కోర్కెలో తమిళనాడులోని ప్రజలు వున్నట్టు కనిపిస్తున్నదని" ఆయన అన్నారు.

అన్నివిధాలా కాంగ్రెసును శక్తివంతం చేయాలని తమిళనాడు ప్రజలు కోరుతున్నట్టు ఎవరైనా భావిస్తారని శ్రీ రెడ్డి చెప్పారు.

తమిళనాడులో డి. ఎం. కె. చేతులోగల అన్ని పదవులు క్షీణదశలో వున్నాయని శ్రీ రెడ్డి చెప్పారు.

పాట్నాలో లోక్‌నాయక్‌లోని ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై. బి. చవాన్ నగరలో అల్లరిరేగిన సంఘటనను గురించి అడిగిన ప్రశ్నకు, "ఇతరుల జవాబుదారీతనం అది చెప్పడమన్నది. మనమేమీ ఎంగుకు భయపడతాము?" అని ఆయన ప్రశ్నించారు.

కాంగ్రెసు అనుసరించిన ప్రాథమిక ఆదర్శాలు విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఓటు చేశారని తాను అభిప్రాయం పడటం లేదని చెప్పి, ఈ సందర్భంగా, ఫెడరల్ స్వభావం గల అసెంబ్లీలను రద్దు చేయడాన్ని శ్రీ రెడ్డి తీవ్రంగా ఖండించారు. "లోక్‌సభ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర ప్రభుత్వాల పట్ల అవిశ్వాసంగా తీసుకోకూడదు. 1967లో లోక్‌సభకు ప్రజలు కాంగ్రెసుకు ఓటు చేశారు. కాని, అసెంబ్లీ ఎన్నికలలో వివిధ పార్టీలకు వేశారు.

ఈ సందర్భంగా అయన డి.ఎం.కె. ప్రభుత్వాన్ని, కేరళ, యితర రాష్ట్రాలలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాలు ఎర్పడగా "కేంద్రంఅధికారంలోవున్న కాంగ్రెసు పార్టీ ఆ ప్రభుత్వాలు పనిచేయడానికి అనుమతించిందని శ్రీ రెడ్డి చెప్పారు.

"ఉత్తరాది రాష్ట్రాల అసెంబ్లీలను రద్దు చేయడంలో కేంద్రంలోని జనతా పార్టీ ప్రధాన లక్ష్యం. జనతా గాలి అని చెప్పడాన్ని ఉపయోగించుకొని, రాష్ట్రపతిగా తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడం, ఇది నగ్నసత్యం అని శ్రీ రెడ్డి అన్నారు.

42వ రాజ్యాంగం సవరణ ఉన్నంతకాలం రాష్ట్ర ప్రభుత్వాలు ఆరు సంవత్సరాల వరకు కొనసాగగలవని కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పారు.

42 వ రాజ్యాంగం సవరణను రద్దుచేయడంద్వారా కాంగ్రెసు సహకారాన్ని జనతా పార్టీ కోరిన విషయాన్ని ఒక విలేకరి అడుగు దృష్టికి తీసుకురాగా "నా తల వరకాలని అనుకొంటున్నావు. అందుకు నా సహకారం కోరుతున్నావు" అని ఆయన అన్నారు.

ధరల పెరుగుదలను అరికట్టడంలో జనతా పార్టీకి తమ పార్టీ సహకారం వుంటుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు ధరలను తగ్గించడానికి ఏమి చేయాలన్నది ప్రభుత్వంగా ఆలోచించి, సమస్యను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత ధరల పెరుగుదలను అరికట్టడానికి అవసరమైన చర్యల గురించి పార్టీ పరిశీలించాలని ఆయన చెప్పారు.

"గంగా జలం పోసినంత మాత్రాన ప్రయోజనం లేదు" అని శ్రీ రెడ్డి అన్నారు.

తొలుత శ్రీ రెడ్డి బేగంపేట విమానాశ్రయానికి వచ్చినప్పుడు వందలాది మంది కాంగ్రెసు కార్యకర్తలు ఆయనకు హృదయపూర్వక స్వాగతం చెప్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి విమానం నుంచి క్రిందికి దిగగానే, ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు, ఏ. సి. సి. ప్రెసిడెంట్ శ్రీ టి. మువలయ్య, శ్రీ వి. టి. రాజా అయనకు స్వాగతం చెప్పారు.

శ్రీ ఏ. రంగారెడ్డి, శ్రీ పి. వరసారెడ్డి, శ్రీ టి. అంజయ్య, శ్రీ కె. వి. కేశవులు, శ్రీ బత్తిన సుబ్బారావు, శ్రీ మహేంద్రనాథ్‌తో సహా రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యుడు శ్రీ విజయభాస్కర రెడ్డి, పెక్కుమంది లెజిస్లేటర్లు, కాంగ్రెసు అధ్యక్షునికి విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

పూర్ణ = పూర్ణకాలేజీ సంబూరు
క్లాసులు → నవ్వుతూ నిండి ఇంటరు
శిక్షణ = అత్యుత్తమం

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

ఇడీ అమీన్

ప్రస్తుతం లండన్‌లో జరుగుతున్న కామన్వెల్త్ సమావేశానికి "ఇదిగో వస్తున్నా! అదిగో వస్తున్నా!" అని ఉగాండా అధినేత ఇడీ అమీన్ కొన్ని నెలలుగా బెదరిస్తున్నాడు. అతడు నిజంగా రానున్నాడేమోనని బ్రిటిష్ ప్రభుత్వం హడలిపోతున్నది.

ఉగాండా కామన్వెల్త్‌లో సభ్యదేశం. కనుక, అమీన్ లండన్ సమావేశానికి రాకుండా నిరోధించే అధికారం బ్రిటిష్ ప్రభుత్వానికి లేదు. అయినా, అతడు రాకుండా చేయడానికి చేయవలసిన సమస్తాన్ని అది చేసింది. కాని, రావలదని ఎంత స్పష్టం చేసినా అతడు మూర్ఖంగా వచ్చి లండన్ విమానాశ్రయంలో దిగితే? ఏమి చేయాలి? అతడికి ఎలా స్వాగతం చెప్పాలి?

తాను లండన్ సమావేశానికి హాజరు కాగలనని బెదరించడమే కాదు; తనను బ్రిటిష్ పౌరులు బుజాలపై కొన్ని మైళ్ళ దూరం ఊరేగింపుగా మోసుకుపోవాలని అమీన్ కోరాడు. ఇందుకు బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించకపోతే ఉగాండాలో ఇంకా మిగిలివున్న 300 మంది బ్రిటిష్ పౌరులపై ప్రతీకారచర్యలు తీసుకోగలనని అమీన్ బెదరించాడు.

ఇటువంటి విచిత్ర వ్యక్తికి బ్రిటన్ కాదు, ఏ దేశమైనా ఏ విధంగా స్వాగతం చెబుతుంది? అయితే, చివరికి అమీన్ ఈ సందిగ్ధ పరిస్థితి నుంచి బ్రిటన్‌కు విముక్తి కలిగించాడు. అతడు లండన్ సమావేశానికి బయలుదేరి కూడా, మనసు మార్చుకుని తన రాజధాని కంపాలా తిరిగి వెళ్ళిపోయాడట.

ఇడిఅమీన్ అక్షరాలా విచిత్రవ్యక్తి. అంతే కాదు, ఇంచుమించు రాక్షసప్రవృత్తిగా వర్ణించదగిన స్వభావం కలవాడు. సరిగా ఆరేళ్ళనాడు అప్పటి ఉగాండా అధ్యక్షుడు మిల్టన్ ఒబోటే కామన్వెల్త్ సమావేశానికి హాజరవుతున్న సమయంలోనే అతడిని పదచ్యుతుని చేసి అమీన్ అధికారాన్ని చేపట్టాడు. అతడు అధికారానికివచ్చిన రెండవ రోజు నుంచి ఉగాండాలో తనకు ఎదురు చెప్పేవారు లేకుండా హత్యాకాండనుప్రారంభించాడు. "ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్"సంస్థ వేసిన అంచనా ప్రకారం కడచిన ఆరేళ్ళలో అమీన్ కనీసం మూడు లక్షలమంది ప్రజలను హత్యచేసి వుంటాడని తెలుస్తున్నది. ఇంకా, ఇంతకు కొన్నిరెట్లమంది కారాగారాలలో మ్రగ్గుతున్నారు. తనకు హిట్లర్ ఆదర్శప్రాయుడని, అతడి విగ్రహాన్ని కంపాలాలో ప్రతిష్ఠిస్తానని ఒకసారి అమీన్ ప్రకటించాడంటే ఆశ్చర్యం లేదు.

తనను శ్వేతజాతీయులు బుజాలపై మోయాలని అమీన్ కోరడం ఇది మొదటి సారి కాదు. ఇదివరలో ఒకసారి అతడు కంపాలాలో నలుగురు బ్రిటిష్ ఉగాండన్ పౌరుల బుజాలపై కుర్చీలో కూర్చుని ఊరేగాడట. ఉగాండా బ్రిటిష్ వలసగా వుండే రోజులలో బ్రిటిష్‌వారు నల్లజాతి బానిసల బుజాలపై ఇలాగే స్వారీ చేసేవారని, దానికి తాను చేస్తున్నది ప్రతిక్రియ మాత్రమేనని అతడు ప్రకటించాడు.

శ్వేత జాతీయులు ఒకప్పుడు తమ వలసలలోని నల్లజాతివారిని వస్త్రాలు హింపలు పెట్టినమాట నిజమే. వారిని జంతువులవలె చూసినమాట నిజమే. కాని, అది ఎప్పటి మాట? ఇప్పుడు ఆ వలసలలో ఏ ఒకటి రెండో తప్ప మిగిలినవన్నీ స్వాతంత్ర్యం సాధించుకున్నాయి. ఇప్పుడు ఉగాండా కామన్వెల్త్‌లో బ్రిటన్‌తో సమాన ప్రతిపత్తి గల సభ్యదేశం. కాగా, ఒకప్పటి బ్రిటిష్ పౌరుల చర్యలకు ఇప్పుడు ప్రతీకారం చేయగలనని అమీన్ బెదరించడం తండ్రి చేసిన తప్పులకు కుమారుని శిక్షించాలన్న వైఖరి వంటిది.

ఇడి అమీన్ చేస్తున్న పనులన్నీ ఇంతటి విడ్డూరమైనవే. కొన్నాళ్ళక్రిందట ఒక బ్రిటిష్ రచయిత తనను "నిరంకుశుడు"గా వర్ణించినందుకు అతడిని ఉరితీయడానికి సిద్ధపడ్డాడు. ప్రెసిడెంట్ కార్టర్ ఇటీవల ఉగాండాలో పౌరస్వత్వాల సమస్యను గురించి ప్రస్తావించినందుకుగాను అమీన్ రెండు వందల మంది అమెరికన్ పౌరులను కొన్ని రోజుల పాటు గడగడ లాడించాడు.

ఇడీఅమీన్, బ్రిటన్, అమెరికాలకేకాదు, తక్కిన ఆఫ్రికన్ రాజ్యాలకు కూడా తలనొప్పి కలిగిస్తూనే వున్నాడు. ఏక్షణంలో ఏమిచేయగలడో ననే భయంవల్ల అతడితో ఏ విధంగా ప్రవర్తించవలెనో టాంజానియా, జాంబియావంటి తోటి ఆఫ్రికన్ రాజ్యాల వారికి కూడా పాలుపోవడం లేదు. కొంతకాలం క్రిందట ఇలాగే కామన్వెల్త్‌కు కంటకప్రాయంగా పరిణమించిన దక్షిణాఫ్రికా తనంతటతానే దాని నుంచి వైదొలగింది. అమీన్ కూడా అలాగే వైదొలగే వరకు కామన్వెల్త్‌కు, ముఖ్యంగా బ్రిటన్‌కు ఉగాండా సమస్య కొరకరాని కొయ్యగానే మిగులుతుంది.

మట్టిపెళ్ళ విరిగి 8 మంది దుర్మరణం

హైదరాబాద్, జూన్ 10— ఇక్కడకు సమీపంలోని హుస్నాబాద్ నాలాలో త్రవ్వకం పనులు జరుగుతుండగా పెద్ద మట్టిపెళ్ళ మీదపడి ఒకే కుటుంబంలో ఏడుగురు సజీవంగా సమాధి అయ్యారు. మరి నలుగురికి గాయాలు తగిలాయి.

కూలిపోయిన వారంతా మట్టిలో కూరుకుపోయారని, గాయపడిన వారిని గ్రామస్తులు రక్షించి జిల్లా ఆసుపత్రిలో చేర్చారని ఇక్కడకు వార్త అందింది.

ప్రొఫెసర్ సునీతికుమార్ ఛటర్జీ చేసినభాషా సేవ

జీవితాన్ని ఇంగ్లీషు ఉపాధ్యాయుడుగా ప్రారంభించి, బెంగాలీ భాషపై పాండిత్యంగా మాట్లాడగల వందితుడుగా రూపొందడం.

శబ్దశాస్త్రంలోను, భాషాశాస్త్రంలోను పేరెన్నికగని, ప్రాచీన సాహిత్యాలలో ఆసక్తిని ప్రదర్శించడం.

ప్రాచీన సాహిత్యంలో పాండితీ విభవం పాటు సమకాలిక సాహిత్య పరిచయం.

ప్రజాసేవా రంగంలో విజయవంతంగా వ్యవహరించి శత్రువులను లేకుండా చేసుకొనడం, లేదా సాహిత్యంలోను, కళలలోను ఉన్నతమైన విలువలకు దూరంకాకుండా వుండడం.

—వందేండు జీవితం గడిపిన తరువాత మొన్న మే 29న నిర్యాణం చెందిన డాక్టర్ సునీతికుమార్ ఛటర్జీ జీవితంలో సాధించిన ఘనకార్యాలలో ఇవి కొన్ని మాత్రమే.

నేషనల్ ప్రొఫెసర్ ఆఫ్ హ్యూమానిటీస్‌గా అంతిమ క్షణంవరకు అయన కర్తవ్యమైన శ్రమ చేస్తూనే వున్నారు. కడచిన ఎనిమిది సంవత్సరాలుగా సాహిత్య అకాడమీ అధ్యక్షుడుగా అయన

శ్రీ

దూళిపూడి

ఆంజనేయులు

చాలా చురుకుగా పనిచేశారు. సగర్వంగా అయన జీవించారు; దీనికు దింత లేకుండా కన్నుమూశారు.

కలకత్తా యూనివర్శిటీలో వున్నప్పుడు అయన పాండితీగరిమ సర్వజన విదితం. ప్రసిద్ధులైన ప్రొఫెసర్లు సర్వేపల్లి రాధాకృష్ణన్, ఎ. వి. రామన్ ఎస్. ఎన్. బోసు, మేఘనాథ్ సాహా వంటి వారికి అయన సహచరుడు.

కాకపోతే, అయన సూక్ష్మగ్రహణశక్తి, బహుముఖమైన అయన వ్యాసంగాలు, సాహిత్యం పట్ల, జీవితంపట్ల అయన ఆసక్తి చాలామందికి తెలియవు.

కచ్చితమైన విజ్ఞానం అయన ప్రత్యేకత. ఆయా వ్యక్తులు పేర్లను తాను ఉచ్చరించే తీరు పట్ల అయన కొట్టొచ్చిన ప్రదర్శించేవారు.

ఈ సందర్భంలో వ్యక్తివిశేషాన్ని పేర్కొంటాను. నేను దక్షిణాదిలో వరసగా 35 సంవత్సరాలనుంచి వుంటున్నప్పటికీ, నా పేరును దక్షిణాదిలో ఇప్పటికీ సరిగా పుచ్చరించడం చాలామందికి తెలియదు. ఇక ఉత్తరాది వారి సంగతి చెప్పనక్కరలేదు. మద్రాసులోని నా ఆంధ్రేతర మిత్రులు చాలా మంది నా పేరును "అంజనేయులు" అని ఉచ్చరిస్తారు.

నేను 1961 లో మొదటి సారిగా శ్రీ ఛటర్జీని కలకత్తాలో కలుసుకున్నప్పుడు నా పేరును ఉచ్చరించే తీరును గురించి అయన నాతో చర్చించారు. ఆంజనేయులు "అంజనీ పుత్రు"డని అయన రామాయణంలోకి వెళ్ళి వివరించి చెప్పారు.

కలకత్తా సమీపంలోని శివపూర్‌లో 1890 నవంబర్ 26 వ తేదీన ఛటర్జీ జన్మించారు. అంటే మరణించేనాటికి అయన వయస్సు 87 సంవత్సరాలు. ఇంగ్లీషు సాహిత్యంలో 1913 లో అయన పట్టభద్రుడై ఎమ్. ఎ. డిగ్రీ తీసుకున్నారు. కలకత్తా యూనివర్శిటీలో అయన అధ్యాపక జీవితాన్ని ప్రారంభించారు.

వివిధ భాషల అధ్యయనానికి భారతప్రభుత్వం స్కాలర్‌షిప్పుపై 1919 లో అయన లండన్

కీర్తిశేషుడు సునీతికుమార్ ఛటర్జీ

వెళ్ళారు. లండన్ యూనివర్శిటీలో ప్రసిద్ధులైన ప్రొఫెసర్స్, డేవియల్ జాన్, (శబ్దశాస్త్రం) ఎస్. దిట్స్యు. థామస్ (ఇండో యూరోపియన్ భాషలు) ఎల్ డి బర్నెట్. ఇ. డెనిసన్ రాస్, తదితరుల వద్ద అయన రెండు సంవత్సరాలు వున్నారు. 1921, 22 లో పారిస్‌లో వున్నారు.

1922 లో ఇండియాకు రాగానే అయన కలకత్తా యూనివర్శిటీలో భారతీయ భాషలలోను, శబ్దశాస్త్రంలోను లైరాప్రొఫెసరుగా నియుక్తులైనారు. ముప్పయి సంవత్సరాలపాటు అయన ఈ బాధ్యతలలో వున్నారు.

1927లో అయన శ్రీ రవీంద్రనాథ్ టాగూర్‌తో కలసి మలేసియా, సుమత్రా, జావా, బాలి, సయాంలలో పర్యటించారు. ఈ పర్యటనపై తరువాత అయన తరువాత బెంగాలీ భాషలో ఒక గ్రంథంగా వ్రాశారు.

శాసనమండలి అధ్యక్ష పదవి

1952లో డాక్టర్ పట్టాభి ఎన్నికై బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. దాని చెయిర్మన్ అయినారు. ఈ పదవిలో అయన దశాబ్దిపాటు వున్నారు. రాజకీయంగా ఎప్పుడూ కల్లోలాలకు, అందోళనలకు విలయమైన బెంగాల్‌లో శాసనమండలిని అయన ఎంతో సమర్థవంతంగా, నిర్వహించారు. హుందాగా నిర్వహించారు. ప్రజాభిమాన పాత్రుడైన చెయిర్మన్‌గా అయన పేరు పొందారు.

యూనివర్శిటీలో పూర్తికాలం పనిచేసే ప్రొఫెసర్‌గా వున్నప్పటికంటె రిటైరు అయిన తరువాత అయన చాలా చురుకుగా పనిచేయసాగారు. ఎందువల్లనంటే, రిటైరు అయినతర్వాతనే అయన ప్రపంచ దేశాలలో విస్తృతంగా పర్యటించసాగారు. అయన పాల్గొన్న అంతర్జాతీయ సభలు, సదస్సులను పేర్కొనాలంటే ఒక చిన్న పుస్తకం అవుతుంది.

రాయల్ ఏషియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్ అయనను 1953-55 సంవత్సరాలలో తన అధ్యక్షునిగా ఎన్నుకున్నది. 1955-56లో అయన అధికార భాషాకమిషన్ సభ్యునిగా వున్నారు. 1956-57లో సంస్కృతం కమిషన్ చెయిర్మన్‌గా అయన పని చేశారు.

1963లో అయన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ తమిళ్ స్టడీస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. 1969లో లండన్‌లో ఇంటర్నేషనల్ పొలిటికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైనారు.

డాక్టర్ ఛటర్జీ విజ్ఞాన ప్రపంచానికి చేసిన సేవలకు గుర్తింపుగా 1963 లో ఇండియా ప్రభుత్వం అయనను నేషనల్ ప్రొఫెసర్ ఆఫ్ హ్యూమానిటీస్‌గా నియమించింది.

సాహిత్య అకాడమీ అధ్యక్ష పదవి

1969 లో అయన సాహిత్యఅకాడమీ అధ్యక్షుడుగా నియుక్తులు కావడంతో సాహితీ ప్రపంచంలో అయన మహోన్నత శిఖరాన్ని అధిరోహించారు. ఆ పదవిని అదివరకు జవహర్‌లాల్ నెహ్రూ, రాధాకృష్ణన్, జాకీర్‌హుస్సేన్ వంటి వారు అధిష్ఠించారు.

శ్రీ ఛటర్జీ పండితుడే అయినా, అయన మౌలికంగా భాషాశాస్త్రవేత్త అని చెప్పాలి. అయన భారతీయ భాషలపై పాండిత్యంగా మాట్లాడగలిగిన వ్యక్తి. భారతీయ భాషను ఆధునిక దృక్పథంలో అయన అధ్యయనం చేశారు. శబ్దశాస్త్రపద్ధతితో వాటిని అయన పరిశీలించారు.

అయన వ్రాసిన "ది ఆరిజిన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ బెంగాలీ లాంగ్వేజ్"అన్నది ఇటీవల మూడు సంపుటాలలో పునర్ముద్రణ పొందింది. అలాగే అయన ఇండో-ఆర్యన్ అండ్ హిందీ" అన్న గ్రంథం అయన రచనలలో అగ్రగణ్యమైంది. ఈ రెండు గ్రంథాలలో కూడా అయన ఆర్. జి. బండార్కర్, సర్ జార్జి గ్రియర్సన్, ప్రొఫెసర్ జూల్స్ బ్లాచ్‌ల మార్గాన్నే అనుసరించారు. అద్యంతభాష ఏ విధంగా క్రమాను గత పరిణామం పొందింది అయన వీటిలో వివరించారు.

(సశేషం)

1977 జూన్ 11 శనివారం	1977 జూన్ 12 ఆదివారం
శ్రీ పింగళనామ సంవత్సర జ్యేష్ఠ శు॥ దశమి: మం॥ 1 5 తదితి: రా॥ 8_21 వర్జ్యం: ఉ॥ 7_7 నుంచి 8_43 వరకు	శ్రీ పింగళనామ సంవత్సర జ్యేష్ఠ శు॥ ఏకాదశి: మం॥ 2 58 అశ్వని: రా॥ 10_14 వర్జ్యం: రా॥ 5_55 నుంచి 7_37 వరకు

చిత్రసీమ

"భలే అల్లుడు"

ప్రఖ్యాత మూవీస్‌వారి వర్ణచిత్రం "భలే అల్లుడు" శ్రీ పి చంద్రశేఖర రెడ్డి దర్శకత్వంలో విడుదలకు సిద్ధంగా వున్నది. ముఖ్య పాత్రధారణం కృష్ణంరాజు, రావు గోపాలరావు, అలు రామలింగయ్య, చంద్రమోహన్, మోహనబాబు, శారద, పద్మప్రియ, జయలక్ష్మి

"భలే అల్లుడులో"లో చంద్రమోహన్, జయలక్ష్మి

నటీనటన ఈ చిత్రానికి సంగీతం: రాజేశ్వరరావు, కెమెరా: పి ఎస్. ప్రకాష్, ఆర్ట్: బి. ఎస్. కృష్ణ, ఎడిటింగ్: నాయిని మహేశ్వరరావు, కె. వి. రావ్ అసోసియేటెడ్ డైరెక్షన్: సాంఘిక వర్గం.

నిర్మాతలు శ్రీ కె. విశ్వేశ్వరరావు, శ్రీ కె. ఎస్. చౌదరి. సహ నిర్మాతలు: శ్రీ కుమార్, శ్రీ దేవం. అన్నపూర్ణా పిక్చర్స్ ద్వారా త్వరలో విడుదలకాబోతున్న వర్ణచిత్రం 'భలే అల్లుడు'.

కళావేదిక

చిత్తసంగీతంలో సాహిత్యపు విలువలు

విజయవాడ నగరాలలో ఈ మధ్య ప్రతిరోజూ ఏదో ఒక తర్కపు సాంస్కృతిక కార్యక్రమం జరుగుతూ ఇక్కడి కళాప్రియులకు వీనుల విందు చేస్తున్నది లేదా కన్నుల పండుగా కలుగుతున్నది.

"వేడి వీరగాయలో నెయ్యి" లాగా సినిమా సాహిత్యంలో సాహిత్యం పూజ్యం అన్న అభిప్రాయం వల్ల పురిలో ప్రేక్షకు తన్నుకుంటున్న తరుణంలో మొట్టమొదటిసారిగా జంటనగరాల నవీన సంఘం పూనుకొని అత్యుత్తమమైన సినిమా పాటలకు బహుమతి ప్రదానం చేసే ఒక కార్యక్రమానికి నాంది పలికారు.

కేవలం తెలుగు సినిమా పాటలేకాక, హిందీ సినిమా పాటలు, వాటి పుట్టుకకు కారణభూతులైన తదితర కళాకారులందరిని సముచిత రీతిని సమ్మానించే కార్యక్రమాన్ని ఈ సంస్థ చేపట్టింది.

గత సంవత్సరానికి —1976 వ సంవత్సరానికి అత్యుత్తమమైన పాటగా తెలుగులో "శివరంజని" ఎన్నికైంది హిందీలో "కభీ కభీ" చిత్రంలోని "కభీ కభీ" అనే పాట ఎన్నికైంది

తెలుగు పాటను డాక్టర్ పి. నారాయణరెడ్డి వ్రాయగా, శ్రీ రమేష్‌నాయుడు పాడికట్టారు. శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం పాడారు. వీరంతా స్వయంగా వచ్చి పద్మశ్రీ మంచాల స్మారక బహుమతిని స్వీకరించారు.

ఈ పాట చిత్రీకరణ జరిగిన "తూర్పు-పడమర" చిత్రం దర్శక నిర్మాతలకు వైతం ఈ బహుమతులను సంస్థ ప్రకటించింది.

అలాగే "కభీకభీ" చిత్రంలోని "కభీకభీ" అన్న పాటను కీర్తిశేషులు సుప్రసిద్ధ గాయకులు ముకేష్ పాడారు. ఆయన తరపున ఆయన కుమారుడు వర్తమాన గాయకుడు నితిన్‌ముఖేష్ బహుమతిని స్వీకరించారు. ఈ పాటకు సంగీతం కూర్చిన శ్రీ ఖయ్యాం కూడా స్వయంగా వచ్చి బహుమతి స్వీకరించారు.

ఈ పాటను శ్రీ సాహిర్ వ్రాశారు. "కభీకభీ" చిత్రానికి దర్శకుడు, నిర్మాత శ్రీ యాష్‌చోప్రా. వారి బహుమతులను శ్రీ నితిన్, శ్రీ ఖయ్యాం స్వీకరించారు. అమర గాయకుడు పద్మశ్రీ మంచాల వెంకటేశ్వరరావు పేరిట ఇచ్చిన ఈ బహుమతులను ఇక్కడి జూబ్లీ హాలులో ఇరాన్ ఇంపీరియల్ కాన్సుల్ జనరల్ డాక్టర్ మహమ్మద్ అలీఖాన్ సంతోషించారు. బహుమతి గ్రహీతలు వయోధికులైన కృతజ్ఞతలు తెలిపారు.

పద్మశ్రీ మంచాల తైలవర్ణ చిత్రపటాన్ని శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. తన్మాత్ర శ్రీ బాలసుబ్రహ్మణ్యం "శివరంజని" పాటతో పాటు మరికొన్ని పాటలు పాడారు. శ్రీ ముకేష్ పాడిన మూడుపాటలను శ్రీ నితిన్ ముకేష్ పాడి గాన హృదయులను చెవులకు విందు తృప్తిని పరిపూర్ణం చేశారు. శ్రోతలను అనందపరవశులను చేశారు.

స్వరమాలిక

సంగీత కళాకారుడు శ్రీ పి. వి. రాయుడు నేతృత్వంలో "స్వరతరంగిణి" అంట నగరాలలోగల పెక్కు సంస్థలలో ఒక ప్రత్యేకతను సంతరించుకున్నది.

ఈ సంస్థ ఏడవ లలిత సంగీత కార్యక్రమంగా రవీంద్ర భారతిలో నిర్వహించిన సంగీత నృత్య కార్యక్రమం లలిత మనోహరంగా సాగింది.

కుమారి కె. ఎల్. రాజేశ్వరి కూచిపూడిలో "రామకలాపం" చేసింది. శ్రీ ఏలేశ్వరపు సూర్యప్రకాశ్ కర్ణ నట్టువాంగనుచేయగా, అమెకలాపంలో "లేఖ" అంశాన్ని చక్కగా అభినయించింది. అమె ఎదలపంలో పేరు ఇంకా రావలసి వుంది. అమెకు శ్రీమతి లక్ష్మీ సుబ్రహ్మణ్యం గాత్రంతో సహకరించగా, శ్రీ అంబటి యిలు మృదంగం వాయించారు.

—బి. యు.

జన వాక్యం

లండన్‌లో భారత ప్రధానికి స్వాగతం

కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం మన ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి లండన్ విమానాశ్రయంలో దిగగానే లభించిన స్వాగతం భారత ప్రజలను, ముఖ్యంగా మన ప్రధాన మంత్రిని అవమానపరిచే విధంగావున్నది. ఒక దేశ ప్రధాని వేరొక దేశం సందర్శించినపుడు, ఆ దేశ ప్రధాని స్వాగతం చెప్పడం, అలాగే ఒక దేశం ప్రెసిడెంటును వేరొక దేశం ప్రెసిడెంటు, విదేశకాంక్ష మంత్రులు, వేరొక దేశం సందర్శించినపుడు అయా కాంక్ష మంత్రులు స్వాగతం చెప్పడం ప్రపంచం మొత్తం దేశాల సంప్రదాయం. మరి మన దేశ ప్రధానికి మొన్న లండన్‌లో విమానాశ్రయానికి స్వాగతం చెప్పడానికి బ్రిటిష్ ప్రధాన మంత్రి శ్రీ కాలహాన్ రాకపోగా, కేవలం ఒక చిన్న ఉద్యోగి, విదేశాంగ శాఖలో సహాయ మంత్రి చేత స్వాగతం చెప్పించడం భారత జాతినే అవమానపరిచేదిగా వున్నది. మన ప్రభుత్వం వారు బ్రిటిష్‌వారికి తీవ్ర నిరసన తెలియచేయవలసినదిగా కోరుతున్నాను

జి. వి. రామయ్య, చీరాల

శిస్తుల కోసం జప్తులు

రైతులు తాము వండించిన ధాన్యాదాన్యాన్ని మిల్లర్లకు అమ్మారు. మిల్లర్లు డబ్బును సకాలంలో ఇవ్వలేకపోతున్నారు.

ఈలోగా రెవిన్యూ అధికారులు గ్రామాలకు వచ్చి రైతులను చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. రైతులు ప్రాధేయపడినా జప్తులు చేస్తున్నారు జప్తునోటీసులను ఇవ్వకుండానే బండి యెడ్లను పాడిపశువులను, కుర్చీలను, బెంచీలను, బీరువాలను, కాగులను తీసుకుపోతున్నారు.

రైతుల పట్ల అధికారులు నిరంకుశంగా వ్యవహరించడం న్యాయంకాదు. ప్రభుత్వం వారు ధాన్యం సూపంలో మూడు శిస్తులను వసూలు చేస్తే రైతులోకం చాలా సంతోషం చెందుతుంది. శిస్తులను ధాన్యం రూపంలో తీసుకోనే ఏర్పాట్లు చేయవలసిని విజ్ఞప్తి చేస్తున్నాను.

గుడివాడ తాలూకా రెవిన్యూ అధికారుల ప్రవర్తన చాలా దారుణంగావున్నది. చాలామంది రైతులు వీరి బాధలకు గురవుతున్నారు.

ప్రభుత్వం వారు తమ అధికారులకు, రైతులకు ఎట్టి ఇబ్బంది కలిగే పనులను చేయక భూమిశిస్తులను వసూలు చేసేటట్టు వెంటనే ఆదేశం ఇవ్వవలెనని కోరుతున్నాను.

కానూరి వెంకట సుబ్బారావు, కవుతరం, కృష్ణాజిల్లా

7వ తరగతి పరీక్ష ఫలితాలు

ఈ సంవత్సరం 7వ తరగతి కామన్ పరీక్షలలో అధికశాతం విద్యార్థులు కృతార్థులైరి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు సంతోషించివున్నారు. పరీక్ష ఫలితములను కూడా అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులద్వారా ప్రకటించి యున్నారు. కాని విద్యార్థుల కొంతా సెవన్‌నాన్ లాంగ్వేజస్‌కు వస్తుందనుకాబట్టి ఆ విధముగా ప్యాసయిన విద్యార్థులను "డిటెన్" చేయవలసినదిగా విద్యాధికారులు ఆదేశములు పంపియున్నారు. ప్యాసయిన విద్యార్థులను తప్పించడం పిల్లల తలిదండ్రులకు, విద్యార్థులకు బాగా యుండుటయే గాక, తీరని నష్టము వాటిల్లి వారందరకు విద్యావిషయమున ఒక సంవత్సరము వెనకబడిపోవుదురు. ఈ ఆదేశాలను పునఃపరిశీలించి, లాంగ్వేజెస్, నాన్‌లాంగ్వేజెస్ అనుభేదం లేకుండా ప్రతి సబ్జెక్టులోను అభివృద్ధిశీల 20 శాతం మార్కులు తెచ్చుకొన్న విద్యార్థులకు స్కూలు మార్కులు కలిపి ప్యాసుచేయవలసినదిగా మనవి చేస్తున్నాను. విద్యాధికారులు పునఃపరిశీలన గావించి పాఠశాలలకు వెంటనే ఆదేశములు యిప్పించు వినయ పూర్వకముగా మనవి చేయుచున్నాను.

అన్నపరెడ్డి రామపరావు, ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయ సంఘం, అవనిగడ్డ

పశ్చిమబెంగాల్, తమిళనాడులలో మూడవ స్థానంలో జనతాపార్టీ

—శ్రీ వై. బి. చవాన్ అభిప్రాయం

కాన్పూర్, జూన్ 10— అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెసు పార్టి గట్టిపోటీ పెడుతున్నదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై. బి. చవాన్ మొన్న ఇక్కడ చెప్పారు. కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో అయన ప్రసంగిస్తూ, గెలవడానికే ఎన్నికలలో పోరాడుతున్నామని చెప్పారు.

తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లలో జనతాపార్టి తృతీయ స్థానం మాత్రమేనని అయన అన్నారు. శ్రీదేవరాజ్ ఇటీవలనే ఈ రెండు రాష్ట్రాలలో పర్యటించారు. తమిళనాడులో ప్రధానమైన పోటీ కాంగ్రెస్, డిఎంకె మధ్యన, పశ్చిమ బెంగాలలో, కాంగ్రెస్, మార్క్సిస్ట్ పార్టీల మధ్య వుంటుందని అయన తెలిపారు. తన పర్యటనలో కాంగ్రెస్ కార్యకర్తలలో ఉత్సాహాన్ని చూశానని అయన పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల సమయంలోను, అంతకు ముందు వున్న విభేదాలు సమసిపోయాయన్నారు. కాంగ్రెస్ పార్టి దృక్పథం ఎల్లప్పుడూ నిర్మాణాత్మకంగానే వుంటుందని, అయితే సిద్ధాంతాలను పణంగా పెట్టబోమని శ్రీచవాన్ ఉద్ఘాటించారు.

కాంగ్రెస్ విజయావకాశాలు

న్యూఢిల్లీ, జూన్ 10—వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ గెలిచేందుకు మంచి అవకాశాలు వున్నాయి ఎ.పి.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సి. పంత్ చెప్పారు.

ఇప్పుడు జనతా ప్రభంజనం లేదన్నారు. ఎన్నికల గాలి ఎటువీస్తున్నదీ ఇటీవలి గోవా ఎన్నికల ఫలితాలు సూచించాయని అయన అన్నారు. యుపిలో కాంగ్రెస్ గెలిచి, ప్రభుత్వం ఎర్పాటు చేయగలదనేది సాధారణ అభిప్రాయమని శ్రీ పంత్ చెప్పారు.

జనతా ప్రభుత్వంపై ప్రజలు తొలగిపోవడమే, ప్రజల అభిప్రాయాలు మారడానికి ఒక కారణమని అయన అన్నారు. ధరల పెరుగుదల కూడా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను దెబ్బతీసిందని, శాంతి, భద్రతల పరిస్థితి క్షీణించిందని శ్రీ పంత్ పేర్కొన్నారు.

బ్రిటిష్ ప్రజల రాజభక్తి

లండన్ జూన్ 10— బ్రిటన్ రాణి రెండవ ఎలిజబెత్ పట్టాభిషిక్తురాలై ఇరవై అయిదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మొన్న బ్రిటన్‌లో ఎలిజబెత్ రాణి రజతోత్సవం జరిగింది.

బకింగ్‌హాం రాజభవనం చుట్టూ క్రిక్కిరిసిన ప్రజానీకం "రాణిమాకుదీర్ఘనం ఇవ్వాలి" అని కేకలువేస్తూ, రాణికి శుభాకాంక్షలు ఎలుగెత్తి చాటుతూ తమ హర్షాతిరేకాన్ని వ్యక్తం చేశారు. దాదాపు రెండు వేల లక్షల మందికి పైగా ప్రజలు రాజభవనం చుట్టూ గుమిగూడారు.

61 సంవత్సరాల వయస్సు గల ఎలిజబెత్‌రాణి తన భర్త ఫిలిప్‌తో పాటు రాజభవనం పై బాల్కనీలో నిలబడి అంతటి ప్రజాపెల్లుబాటును చూసి ఆశ్చర్యపోయారు.

రెండవ ఎలిజబెత్ రాణి 25సంవత్సరాల పాలన సందర్భంగా రజతోత్సవం వేడుకలు రోజంతా ఎంతో ఆడంబరంగా జరిగాయి. ఏ బ్రిటిష్ రాణిపై కూడా ఇంతగా ప్రజాభిమానం వ్యక్తం కాలేదని ఎంతమంది అభిప్రాయపడ్డారు.

కవచం, శిరస్త్రాణధారులై అశ్వికదళం వెంటరాగా, స్వర్ణరథాన్ని అధిరోహించి ఎలిజబెత్ రాణి ప్రజలకు తన కృతజ్ఞతలు తెలుపుతూ వెళ్ళడానికి పెయింట్ పారి ఎర్పాటు చేశారు.

బెల్చీ సంఘటనపై బీహార్ కాంగ్రెస్ దర్యాప్తు

న్యూఢిల్లీ, జూన్ 10 —ఇటీవల బెల్చీ గ్రామంలో 11 మందిని దారుణంగా హత్య చేయడం, వారిని తగుల బెట్టడం గురించి బిహార్ కాంగ్రెస్ సంఘం దర్యాప్తు జరిపి ఎ.ఐ.సి.సి.కి ఒక నివేదిక పంపాలని ప్రదేశ్ కాంగ్రెసును అదేశించినట్లు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వి.వి. రాజు తెలియజేశారు.

హోమియో పోస్టల్ సర్టిఫికెట్లు

రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర హోమియో మండలి జాబులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 10 —హోమియో పోస్టల్ కోర్సు పేరిట తప్పుడు సర్టిఫికెట్లు, డిగ్రీలు, డిప్లొమాలు ఇస్తున్న వ్యక్తులపై, సంస్థలపై తక్షణబద్ధంగా చర్య తీసుకొనవలసిందిగా రాష్ట్రాలను కోరుతూ హోమియో కేంద్ర మండలి ఉత్తరాలురాసింది. పోస్టల్ ట్యూషన్ దోపాలను గురించి కూడా తరచు పత్రికలద్వారా ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వాలపై వున్నదని కూడా ఈ మండలి చెప్పింది.

కేవలం పోస్టల్ టిచింగ్‌వలన నష్టం లేకున్నా, వీటి ఆధారంగా ప్రాక్టిసు పెట్టుకొనేందుకు అవకాశం కల్పించే సర్టిఫికెట్లు ఇస్తే ప్రమాదం వాటిల్లుతుందని వారు చెప్పారు. పోస్టల్‌కోర్సు ద్వారా సంపాదించిన డిగ్రీలు చెల్లవని 1973 చట్టం స్పష్టపరిచింది.

చాలా రాష్ట్రాలలో సైతం ఇటువంటి తప్పుడు కోర్సులద్వారా సర్టిఫికెట్లు ఇచ్చే వారిపై చర్య తీసుకొనే అవకాశం వుంది. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చర్య తీసుకొన్నవి కూడా. సరి

సంజయ్ గాంధీ, ఎన్. డి. తివారీ, మరి అయిదుగురి అరెస్టుకు వారంట్లు జారీ

న్యూఢిల్లీ, జూన్ 9—శ్రీ సంజయ్ గాంధీ, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారాయణ్‌దత్ తివారీ మరిఅయిదుగురి అరెస్టుకు బెయిలు ఇవ్వతగినవారంట్లను మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ శ్రీ ఎ. కె. శ్రీవాస్తవ నేడు జారీ చేశారు.

బెయిల్ ఇవ్వడానికి వీలులేని నేరాలు వారు చేసినట్లు ప్రాథమిక సాక్ష్యాధారాలున్నట్టు మేజిస్ట్రేట్ అభిప్రాయపడ్డారు.

ఉత్తరప్రదేశ్‌కు చెందిన పారిశ్రామిక వేత్త శ్రీ రవీంద్రప్రకాశ్ దాఖలు చేసిన క్రిమినల్ కంప్లైయింట్ పై ఈ వారంట్లను మేజిస్ట్రేట్ జారీ చేశారు. దుర్వ్యయాల ద్వారా తనకు హానికలిగించడానికి, అక్రమంగా నిర్బంధించడానికి, అస్తి కాజేయడానికి, దానిని ధ్వంసం చేయడానికి నిందితులు కుట్ర పన్నినట్టు శ్రీ ప్రకాశ్ ఫిర్యాదు చేశారు.

వచ్చే నెల 23వ కోర్టులో హాజరు కావలసిందిగా ఎడుగురు నిందితులను కోర్టు ఆదేశించింది.

మూడువేల రూపాయల మేరకు ఒక పూచీకత్తుతో, వ్యక్తిగత బాండ్లతో రావలసిందిగా కూడా కోర్టు వారిని కోరింది.

ఈ నేరాలు పినల్‌కోడ్ 435, 161, 162 సెక్షన్ కిందకు వస్తాయని. అవి చెబితే ఇవ్వడానికి వీలులేని నేరాలని మేజిస్ట్రేట్ తమ ఉత్తర్వులో పేర్కొన్నారు.

